**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.05.07-2018.**

## <u>ఆర్.టి.సి బస్సు, మోటారు సైకిల్‌ను ఢీకొట్టిన కేసులో నిందితుడికి జైలు శిక్ష మరియు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పెనమలూరు నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.247/2011, సెక్షన్ 304-ఎ, 337 ఐ.పి.సి. 134 (ఎ) (బి) రెడ్ విత్ 187 యమ్.వి.యాక్ట్** కేసులో నిందితుడైన కృష్ణా జిల్లా, ముదినేపల్లికి చెందిన నెక్కల సుబ్బారావు(28)కు ది.05.07.2018న 1వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నిందితునికి సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.1,500/-ల జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, కానురు, మహదేవ పురం కాలనీకి చెందిన పలగాని గోపాల కృష్ణ(38) ది.19.07.2011వ తేది తనకు ఉన్నటువంటి మోటారు సైకిల్‌పై తన భార్య లీలా కుసుమ గంగా, కూతురు రోషిణి, పక్కింటి వారి పాప మౌనికతో అయ్యప్ప నగర్‌లోని చైతన్యా స్కూలలో దించుటకు వెళ్ళు చెండగా అశోక్ నగర్ రవీంద్ర భారతీ స్కూలు దగ్గరకు వచ్చు సరికి ఫిర్యాదు వెనుక వైపునుండి వస్తున్న ఎపి11జెడ్3678 నెంబర్ గల ఆర్.టి.సి బస్సు గుడివాడ డిపోకి సంబందించిన బస్సును నడుపుతున్న పై నిందితుడు అతి వేగంగా, అజాగ్రత్తగా నడిపి గ్రుద్దడం వలన, ఈ ప్రమాదంలో బైకుపై ఉన్న ఫిర్యాది భార్య మరియు కూతురు ప్రమాద స్థలంలో చనిపోగా, ఫిర్యాదికి మరియు మౌనికకు గాయాలకు కారకుడైనాడు. ఈ క్రమంలో పలగాని గోపాల కృష్ణ(38) ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెనమలూరు పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ యమ్.కిషోర్ బాబు గారు కేసు నమోదుచేసి దార్యప్తుచేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన కృష్ణా జిల్లా, ముదినేపల్లికి చెందిన నెక్కల సుబ్బారావు(28)పై కేసు నిరూపించ బడటంతో, ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ పి.శ్రీకృష్ణ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 13 మంది సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, 1వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి బి.పద్మ గారు, ఈ రోజు అనగా ది.05.07.2018న నిందితునకు సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.1,500 జరిమానా విధించడం జరిగింది.

---xx---